ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

'స్పందన' కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ తోపాటు జెసి గణేష్ కుమార్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, డిఆర్‌డిఎ పిడి ఆనంద్ నాయక్, డ్వామా పిడి యదుభూషణ్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి. విజయ్ రామరాజు మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి : కలెక్టర్

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

ప్రజాశక్తి - కడప

రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని కలెక్టర్ వి.విజయ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నిర్వహించబోయే సాధారణ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని, ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర ఎంత ఉందో రాజకీయ పార్టీల నుండి కూడా అంతే సహకారం అవసరం ఉంద న్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబంధించిన ఫొటోలను అన్ని కార్యాలయాలు, ప్రయివేట్, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించవలెనని సహకారం అందించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వనున్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తింపబడిన ప్రతి కేంద్రంలో రెండు వెబ్ కామ్స్, మైక్రో అబ్జర్వర్లను నియమించామని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన చేయాలన్నారు. ఇప్పటికే మరణాలు, డబుల్ ఎంట్రీలను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి 1,500 మందికి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే నిబంధనతోనే ఏవైనా అభ్యంతరాలను స్వీకరించామని, యాక్సిలరీ పోలింగ్ స్టేషన్ల కోసం జిల్లాలో 22 అభ్యర్థనలు వచ్చాయని చెప్పారు. తుది జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 1941 పోలింగ్ స్టేషన్లు ఉండగా అభ్యంతరాలు, అభ్యర్థనలను స్వీకరించి సవరణలు పూర్తి చేయగా ప్రస్తుతం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల సంఖ్య 1963కు చేరిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాలని చెప్పారు. జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, వారి తరపు బిఎల్ఎ సహాయకులకు ఎన్నికల నిబంధనలకు సంబంధించిన పలు రకాల అంశాలపై అవగాహన పెంచే శిక్షణ కార్యక్రమాలను కూడా పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో అన్ని నియోజకవర్గాలకు చెందిన ఇఆర్ఒలు, కలెక్టరేట్ ఒఎస్‌డి రఘునాథరెడ్డి, డిఐఒ విజయకుమార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నార్కో అనాలసిస్‌కు సిద్ధమా? : బిటెక్ రవి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిటెక్ రవి

ప్రజాశక్తి - కడప అర్బన్

వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డి నార్కో అనాల సిస్‌కు సిద్ధమా అని టిడిపి పులివెందుల నియోజకవర్గ అభ్యర్థి బిటెక్ రవి సవాల్ విసిరారు. సోమవారం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి స్వగృ హంలో విలేకరుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద రెడ్డిని ఎవరు హత్య చేశారో పులివెందులలో ఎవరిని అడిగినా చెప్తారని తెలిపారు. ఎన్నికల ముందు తన సవాల్‌ను స్వీకరించాలని చెప్పారు. వైఎస్ సునీత తండ్రి హత్య కేసులో న్యాయం చేయాలని అన్న జగన్ మోహన్ రెడ్డిని కలిస్తే, అవినాష్ రెడ్డి బిజెపిలోకి వెళతారని చెప్పిన మాట వాస్తవమా కాదా బైబిల్‌పై ప్రమాణం చేసి చెప్పాలన్నారు. గొడ్డలితో చంపారు అని జగనుకు ఎవరు చెప్పారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. గొడ్డలి కొనుగోలుకు దస్తగిరికి డబ్బులు ఫోన్ పే చేసింది ఎవరో సిబిఐ దగ్గర రికార్డు సిద్ధంగా ఉందని తెలిపారు. హత్యకు గురైన వ్యక్తి లెటర్ ఎలా రాస్తారని జగన్ చెప్పిన విషయం అందరికీ విధితమే అన్నారు. చంద్రబాబు హయాంలో ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నిస్తున్న నాయకులు, జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎందుకు అరెస్టు చేయలేకపోతున్నారో చెప్పాలన్నారు. సునీత ఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రజల మద్దతు కావాలని కోరారని చెప్పారు. దీంతో వైసీపీ నాయకుల్లో గుబులు పుట్టిందని పేర్కొన్నారు. ఎక్కడ ఎంపీగా పోటీ చేస్తుందో అన్న భయం వీరిలో మొదలైందని పేర్కొన్నారు. కుటుంబాలను విడదీస్తున్నారన్న వైసిపి నాయకుల మాటలకు అర్థం లేదన్నారు. కేశినేని నాని, కేశినేని చిన్నాను విడదీసింది ఎవరని ప్రశ్నించారు. సింహం సింగిల్ గా వస్తుందని చెప్పుకునే వీరు సతీష్ రెడ్డిని వైసిపిలోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. అప్రూవర్స్ అన్ని స్పష్టంగా చెబుతూ ఉన్నారని తెలిపారు. వాస్తవాలు త్వరలో బయటికి వస్తాయని పేర్కొన్నారు. దేవి రెడ్డి శంకర్ రెడ్డి కొడుకు దస్తగిరి ఉన్న జైలులోకి వెళ్లి మెడికల్ క్యాంపు పెట్టడమేమిటిని ప్రశ్నించారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య ఎవరు చేసారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిపై ఆరోపణలు వస్తున్నా ఇంతవరకు ప్రెస్ మీట్ పెట్టి తనకు సంబంధం లేదని ఎందుకు చెప్పలేకున్నారని ప్రశ్నించారు. అవినాష్ రెడ్డిపై సిబిఐ కేసు పెట్టి ఉందని, ముద్దాయిగా ఉన్నాడని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో అవినాష్ రెడ్డి కి, జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి -రాజుపాలెం

విద్యార్థికి సామగ్రి పంపిణీ చేస్తున్న పిఒ ప్రభాకర్‌రెడ్డి

ఆత్మా విశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని సర్వ శిక్ష అభియాన్ పథకం అధికారి ఎ.ప్రభా కరరెడ్డి పేర్కొ న్నారు. సోమవారం రాజుపాలెం మండల కేంద్రంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు హాజరయ్యే ప్రభుత్వ, ప్రయివేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులను రాజు పాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశపరిచి వారిని పరీక్షలకు సంసిద్ధం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంలో గొప్ప స్థానం చేరుకోవాలంటే మన మీద మనకు నమ్మకం, ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానంలో చేరాలంటే నేటి మార్కులే ప్రామాణికం కాదని సాధించాలనే తపన ,కృషి, పట్టుదల అవరమన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు క్రిస్టోఫర్, రామస్వామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో క్రమశిక్షణగా పెరిగితే ఉన్నత స్థానంలో ఉంటామని చెప్పారు. అనంతరం పరీక్షలు ఏవిధంగా రాస్తే మంచి మార్కులు ర్యాంకులు సాధిస్తారో వివరించారు కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఆర్. వెలాంగ్ కుమార్, వీణా నాగేశ్వరి, ప్రయివేట్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగులో మాట్లాడడం నేరమా?

కడప అర్బన్ : జిల్లాలో ప్రభుత్వేతర, ఏకీకృత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తెలుగులో మాట్లాడితే యాజమాన్యాలు శిక్షలు విధిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆంగ్లం మాట్లాడటం అవసరమే, కాని తెలుగులో మాట్లాడే విద్యార్థులకు దండన విధించడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల ప్రకారం అతి త్వరలో కడప, అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లా ల్లోని ప్రభుత్వేతర, ఏకీకృత పాఠశాలల్లో పర్యటించి విద్యార్థుల నుంచి అభిప్రా యాల సేకరిస్తామని తెలిపారు. పాఠశాల సందర్శించి తెలుగు అమలు తీరును పరిశీలిస్తామన్నారు. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో తెలుగు భాష పట్ల చూపిస్తున్న వివక్షతను అధికార భాషా సంఘం అధ్యక్షులు డి. విజయ బాబు, కలెక్టర్ల దృష్టికి తీసుకెవెళుతామన్నారు. ఆంగ్ల మాధ్యమం చదవడానికి తెలుగులో మాట్లాడితే శిక్షలు విధించడానికి సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు.

అందరికీ సంక్షేమ పథకాలు

గోపవరం : పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా ,నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి , బద్వేల్ యువనాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని గోపవరం మండలంలోని సంగ సముద్రం గ్రామంలో ప్రజా దీవెన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల , సమన్వయకర్త, బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రమణారెడ్డి , మండల అధ్యక్షులు మల్లికార్జు రెడ్డి, మాజీ ఎంపిపి సరస్వతి, జెసి కన్వీనర్ పుల్లయ్య, శ్రీరాములు, సర్పంచ్ రాధాకృష్ణ, లక్ష్మీదేవి, హరికృష్ణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు

సిఎం జిల్లా పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - కడప/పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి ఈ వారంలో జిల్లాలో పర్యటించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కడప ఎయిర్ పోర్ట్, పులివెందులలో ముఖ్యమంత్రి. పర్యటించే పలు ప్రాంతాలను ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్, జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌లతో కలిసి పరిశీలించారు. ముందుగా కడప ఎయిర్ పోర్ట్‌ను, ఇడుపులపాయలో హెలీప్యాడ్, గెస్ట్ హౌస్ లను పరిశీలించారు. అనంతరం పులివెందుల మెడికల్ కళాశాల ప్రాంగణంలోని జిజిహెచ్‌లోని ఒపి, ఐపి, ఆపరేషన్ థియేటర్లు, కళాశాల అకడమిక్ బ్లాక్, నర్సింగ్ కళాశాలలను అధికారులతో కలిసి పరిశీలించారు. పులివెందుల–కదిరి మార్గంలో నల్లపురెడ్డిపల్లె వద్ద జిల్లాకే తలమానికంగా అధునాతన వసతులతో నిర్మించిన బనానా ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ (అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ, పులివెందుల)ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఒలు వెంకటేశం, శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు : 'పుత్తా'

ప్రజాశక్తి - వల్లూరు

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే టిడిపి ఉద్భవించిందని, రాష్ట్రాభివృద్ధి ఆ పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం ఉపాధ్యక్షులు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పైడికాలువ, శీతోర్పల్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లారు. సంక్షేమ పథకాలు కేరాఫ్ టిడిపి తోనే సాధ్యమని ప్రజలకు తెలియజేశారు. మహిళ భద్రత ఆర్థిక స్వాలంబన కోసం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తామని, ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ప్రతి సంవత్సరం అందజేస్తామని భరోసా ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ. 3 వేలు, నిరుద్యోగ భృతి అందిస్తామని తెలియజేశారు. రైతే దేశానికి వెన్నెముక అంటూ ప్రతి రైతుకు ఏటాకు రూ. 20వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు పుత్త చైతన్య రెడ్డి, పుత్త లక్ష్మిరెడ్డి, జనసేన కమలాపురం నియోజవర్గ ఇన్‌ఛార్జి ఇంది రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి, సాయి నర్సింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, కూలూరు ప్రతాప్‌రెడ్డి, తాడి గోట్ల రాఘవరెడ్డి, గడికోట సుధాకర్‌రెడ్డి, చల్ల సునీల్ కుమార్ రెడ్డి, తాడిగొట్ల మల్లికార్జునరెడ్డి, సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, సుబ్బరామిరెడ్డి , రఘునాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి , నాగ సుబ్బారెడ్డి, ఏ వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు , వీరారెడ్డి , ఓబులేసు ,చిట్టిబాబు, సద్దాం హుస్సేన్ , టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తానరసింహారెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

పేదలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలి

- వ్య.కా.స జిల్లా కార్యదర్శి అన్వేష్ డిమాండ్

ప్రజాశక్తి -పోరుమామిళ్ల

అక్కల్‌రెడ్డిపల్లె, కృపానగర్ గ్రామాలలో భూమిలేని పేదలందరికీ ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి అన్వేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం అక్కల్‌రెడ్డిపల్లె, కృపానగర్‌లలో భూమి లేని పేదలతో భూ పోరాటం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కల్‌రెడ్డి పల్లె రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 1583, 1584లలో ప్రభుత్వ భూములు దాదాపు 500 ఎకరాలు ఉన్నాయన్నారు. భూమిలేని పేదలందరికీ మూడు ఎకరాలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కలెక్టర్, బద్వేల్ ఆర్‌డిఒకు స్థానిక తహశీల్దార్‌కు అర్జీలు సమర్పిం చామని చెప్పారు. కానీ ప్రభుత్వం రెవెన్యూ ఉన్నతాధికారులు భూ పంపిణీ చేపట్టకపోవడం భూమిలేని నిరుపేదలందరికీ నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా భూమిలేని నిరుపేదలందరికీ ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు అక్రమంగా దౌర్జన్యంగా అనర్హులు వందల ఎకరాలు సాగు చేస్తున్నా రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పది సంవత్సరాల నుంచి పేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేయకుండా టిడివి, వైసిపి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నాయకులు ఆరోగ్యం, రామయ్య, రాజు పాల్గొన్నారు

పేదలతో కలిసి భూపోరాటం చేస్తున్న అన్వేష్

మాసాపేట సర్కిల్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

తొలి గడప కడప చరిత్ర, సాంప్రదాయం, ఆధ్యాత్మికం ఉట్టిపడేలా ప్రజలకు తెలిసేలా మాసాపేట కూడలిని రూ. కోటితో అద్భుతంగా అభివృద్ధి అభివృద్ధి చేసినట్లు ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్పొరేటర్ త్యాగరాజు ఆధ్వర్యంలో మాసాపేట కూడలి, కడప తొలి గడప కూడలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తిరుమల తొలి గడప కడప అయినా దేవుని కడపకు ముఖద్వారం అయినా మాసాపేట సర్కిల్‌ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. కడప నగర అభివృద్ధిలో భాగంగా అన్ని సర్కిళ్లను అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేవుని కడప చాలా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, స్థానిక కార్పొరేటర్ త్యాగరాజు, ఇతర కార్పొరేటర్లు షేక్. మొహమ్మద్ షఫీ, సుబ్బారెడ్డి, శంషుల, చల్ల. రాజశేఖర్, సూర్యనారాయణ రావు, రెడ్డి ప్రసాద్, బండి ప్రసాద్, జహీర్, కమల్‌బాషా, రామకృష్ణారెడ్డి, బాలస్వామి రెడ్డి, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయ చంద్రారెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, ఇబ్రహీం మియా, సంపత్, పసుపులేటి మనోజ్, కృష్ణ, శివ కేశవ, దాసరి శివ, నాయకురాలు పత్తి రాజేశ్వరి, విజయ్ కుమారి అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కలిగి ఉండాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రస్తుతం నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థి ఓటరుగా నమోదయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి హమీద్, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ విశ్వనాథ్, షరీఫ్ కోరారు. సోమవారం వైవీయూ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలలో 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్క విద్యార్థి నూతన ఓటరుగా నమోదయి ప్రజాస్వామ్య ఓటు హక్కును, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడే నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో భాగస్వాముల ఎలా చూడాలని కోరారు. విద్యార్థి, యువత భాగస్వామ్యం కీలకంగా ఉండాలని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై పోరాడటానికి, హక్కులను కాపాడడానికి టిడిపి విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్ ఎప్పుడు అండగా ఉంటుందని గుర్తు చేశారు.

చిత్తా బ్రదర్స్ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -పోరుమామిళ్ల

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధాను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఆంధ్ర రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్ పర్సన్ చిత్తా విజయ్ ప్రతాపరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, రంగ సముద్రం పంచాయతీలోని జడ్‌పి కాలనీ, రాఘవేంద్ర నగర్, గణేష్ నగర్ పలు ప్రాంతాల్లో సోమవారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను వృద్ధులకు తీసుకొచ్చారని, వారిని మర్చిపోకుండా 2024 సంవత్సరం ఏప్రిల్ నెలలో జరగబోవు ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, రుద్రవరం రాము, మహబూబ్ పిరా, వెంకటసుబ్బయ్య, దుర్గం సుధాకర్, సుబ్బయ్య ,శివ, బాషా పాల్గొన్నారు.

బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

ప్రమాదంలో ఇల్లు కాలి సర్వం కోల్పోయిన బాధితురాలిని ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి భైరవప్రసాద్ పేర్కొన్నారు. పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో బాధిత మహిళ కొడవటిగంటి లూర్దుమేరి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితురాలు రాత్రి నిద్రిస్తుండగా ఆమె భర్త తప్పతాగి ఇంట్లోకి ప్రవేశించి గొడవ పడ్డాడని తెలిపారు. ఆ సమయంలో ఆమె పక్క ఇంట్లోకి వెళ్లడంతో అతను అగ్గిపుల్లను వెలిగించి ఇంట్లో వేయడంతో చీరలు, సామగ్రి మొత్తం మంటల్లో కాలిపోయాయయని పేర్కొన్నారు. చుట్టుపక్కల వారు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఆమె భర్త శౌరిని పోలీసులు అరెస్టు చేసి చట్టరీత్యా శిక్షించాలని కోరారు. బాధితురాలిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జియోన్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం మహిళా ఉద్యోగుల ఆటల పోటీలను ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాట్‌పుట్, జావెల్లిన త్రో, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్, పిఇటిఎస్ కిరణ్, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు నిర్మల జ్యోతి, కన్వీనర్ భారతి, కృష్ణ కుమారి, సునీత, జానకి, పద్మజ, లక్ష్మి, జ్యోతి, ఎ.కె.పద్మ, అరుణమ్మ, గాయిత్రి, చందన, రోజా, నాయకులు నిత్య, శ్రీనివాసులు, శైలేశ్వర్ రెడ్డి, నాగార్జున, పద్మనాభం, కాటమయ్య, కమాల్ బాషా మహిళా ఉద్యోగుల పాల్గొన్నారు.

కెవిపిని కలిసిన ఆరీఫుల్లా

ప్రజాశక్తి - కడప అర్బన్

కెవిపికి బొకే అందజేస్తున్న ఆరీఫుల్లా

కడప నియోజకవర్గానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా బరిలో దిగడానికి మాజీ డిప్యూటీ మేయర్ ఆరీ ఫుల్లా రంగం సిద్ధం చేసు కుంటున్నారు. సోమవారం హైద రాబాద్‌లో కె.వి.పి. రామ చంద్రారావును కలిసి టికెట్ ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ కడపను అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఆర్.కె.నగర్, తిలక్ నగర్, బిడి కాలనీ, తారకరామ నగర్, ఎం.జె.కుంట ప్రాంతాలలో ఇప్పటికీ అభివృద్ధి పూర్తి కాలేదని చెప్పారు.

పంట పొలాలను కాపాడాలి

ప్రజాశక్తి - కడప అర్బన్



జెసికి సమస్యను విన్నవిస్తున్న రైతు సంఘం నాయకులు

జువారి సిమెంట్ పరిశ్రమ ద్వారా వచ్చే దుమ్ము ధూళితో వలసపల్లి, తుమ్మలపల్లి గ్రామాలలో చీనీ పంటలు దెబ్బతింటున్నాయని, పూత, పిందె, కాయలు రాలి పోతున్నాయని రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ స్పందనలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ కు ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దస్తగిరి రెడ్డి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువారి సిమెంట్ పరిశ్రమతో ఉపాధి, ఉద్యోగం, గ్రామాల అభివృద్ధి కొంతవరకు జరిగిందని ఆయన తెలిపారు. పరిశ్రమ ద్వారా వచ్చే దుమ్ము ధూళితో వలసపల్లి తుమ్మలపల్లె గ్రామాలలో దాదాపు 200 ఎకరాలలో చీని పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. పూతదశలోనే కాయలు రాలి పోతున్నాయని పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు గ్రామాలు, పంట పొలాలపై కన్నెత్తి కూడా చూడలేదని తెలిపారు. గతంలో వరి పొట్టు, కట్టెలు, రబ్బర్ వంటి వాటితో కెల్లన్ వేడి చేసేవారని, ఇప్పుడు ప్లాస్టిక్ చెత్త కాగితాలు ఫార్మా కంపెనీల ద్వారా వచ్చే వ్యర్థ పదార్థాలతో వేడి చేయడంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. తద్వారా ప్రజల ఆరోగ్యాలు, శ్వాస కోశ వ్యాధులు, ఊపిరితిత్తులు, కిడ్నీకి సంబంధించిన వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి దెబ్బతిన్న చీని తోటలను జిల్లా వ్యవసాయ శాఖ, ఆర్టికల్చర్, శాస్త్రవేత్తలు, పొల్యూషన్ కంట్రోల్ అధికారులు పర్యటించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బాధిత రైతులు మురళీమోహన్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, కార్మిక సంఘం నాయకులు రామ్మోహన్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వండి : సిఐటియు

ప్రజాశక్తి - కడప అర్బన్

స్వచ్ఛ భారత్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ కోరారు. సోమవారం స్పందనలో కలెక్టర్ విజయరామరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జమ్మలమడుగు మండలం పి.బొమ్మేపల్లె గ్రామంలో స్వచ్ఛ భారత్ గ్రీన్ అంబాసిడర్ కార్మికులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. వీరికి 7 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, కలెక్టర్ స్పందించాలని కోరారు.

పంచాయతీ పనులకు నిధులు చెల్లించాలి

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలో చేసిన పంచాయతీ అభివృద్ధి పనులకు నిధులు వెంటనే చెల్లించాలని సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోడెద్దుల బాల వెంకట్ రెడ్డి తెలిపారు . సోమవారం ఆయన పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో మాట్లాడుతూ సచివాలయం ఏర్పాటు చేసినప్పటి నుంచి రావలసిన బిల్లులు, గడపగడపలో చేసిన పనులకు సత్వరమే నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం చెన్నారెడ్డిపల్లె, పెండ్లిమరి సర్పంచ్ రమణమ్మ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో చేసిన పనులకు, తాగునీరు, ఎస్‌సి కాలనీల ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, మోటర్‌కు సంబంధించిన బిల్లులు ఇచ్చేందుకు అధికారులు చొరవ చూపాలని అన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కాశినాయన

మండల కేంద్రమైన నరసాపురం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే 57 మంది పేద విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే పరీక్షకు సామగ్రిని ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ యు. సుబ్రహ్మణ్యం తన సొంత డబ్బుతో పంపిణీ చేయడం చాలా అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి నిర్మల పేర్కొన్నారు. సోమవారం ఆమె విద్యార్థులు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌టియు వారు ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటమే కాకుండా విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొండిశెట్టి, నాగరాజు, శ్రీనివాసులు, ఆయా శాఖల నాయకులు, వాకా చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా చెన్నంశెట్టి మురళీకృష్ణ

ప్రజాశక్తి -కడప అర్బన్

టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా చెన్నం శెట్టి మురళిని జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డి, బీటెక్ రవి ప్రకటించారు. సోమవారం శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ టిడిపి బలిజలకు సముచిత స్థానం కల్పిస్తుందని చెప్పారు. అందులో భాగంగానే జిల్లా అధికార ప్రతినిధిగా చెన్నం శెట్టిని నియమించమన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బలిజలకు ప్రత్యేక స్థానం కల్పిస్తామన్నారు. బిటెక్ రవి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతో బలిజలు విసిగిపోయారని పేర్కొన్నారు. జిల్లాలో, కడప నియోజకవర్గంలో దాదాపు 69 వేల ఓట్లు ఉన్నాయన్నారు. చెన్నంశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో మాధవిరెడ్డికి బలిజలు మద్దతుగా నిలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షుడు కత్తి రవీంద్ర, 3వ డివిజన్ ఇన్‌ఛార్జి గంపా వీరయ్య, నాయకులు రవికాంత్, నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నల్లిపోగు నాగేశం ముందస్తు అరెస్టు

ప్రజాశక్తి-అట్లూరు

ఎపి విఆర్ఎ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశంను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో చిరుద్యోగులుగా పనిచేస్తున్న విఆర్ఎలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దీర్ఘకాలికంగా ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దాదాపు 13 డిమాండ్లతో కూడిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా విజయవాడలోని అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ నందు తలపెట్టిన 30 గంటల నిరాహార దీక్షలకు ప్రభుత్వ అనుమతి లేదంటూ పోలీసులు నాయకులను ఎక్కడికక్కడ నిర్బంధిస్తున్నారు. అందులో భాగంగా నల్లిపోగు నాగేశంను అదుపులోకి తీసుకుని అట్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఉపాధినిస్తున్న కుండల తయారీ

పెద్దశెట్టిపల్లెలో కుల వృత్తిని కొనసాగిస్తున్న 40 కుటుంబాలు, ఇతర జిల్లాలకూ ఎగుమతి

ప్రజాశక్తి - చాపాడు

వేసవికి ఫ్రిజ్‌గా పేరుగాంచిన కుండలు, బానలు, ఇతర మట్టి పాత్రలకు పుట్టినిల్లుగా కడప జిల్లా మైదుకూరు మండలం పెద్దశెట్టిపల్లె నిలుస్తోంది. ఆధునిక కాలంలో విద్యుత్, ప్లాస్టిక్ పరికరాల రాకతో మట్టి పాత్రలకు ఆదరణ తగ్గినా.. తమ వంశపారంపర్యంగా వస్తున్న కుండల తయారీ వృత్తిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా 40కుటుంబాల వారు కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో గ్రామాల్లో కుల వృత్తిని వివిధ రంగాల్లో స్థిరపడినా.. పెద్దశెట్టిపల్లె వాసులు సమాజానికి తమ ఉనికిని తెలియజేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంటిల్లిపాది మట్టి పాత్రల తయారీలో నిమగ్నమవుతూ.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఎగుమతులు చేపడుతున్నారు. వేసవిలో మట్టి కుండలోని చల్లని నీటికి ఆదరణ ఎక్కువ. ఈ నేపథ్యంలో మరింత ఉత్సాహంగా కుండల తయారీ చేపడుతున్నారు. వేసవి అనగానే చల్లని నీటిని అందించే మట్టి కుండలు గుర్తుకు వస్తాయి. వైఎస్ఆర్ జిల్లాలో కుండల తయారీకి కేరాఫ్ పెద్దశెట్టిపల్లె. ఆములో కాల్చి బయటకు తీసిన తాజా కుండలు ఎండలను ఎదుర్కొనే విధంగా సిద్ధం చేస్తున్నారు. మైదుకూరు-బద్వేలు రోడ్డులో మైదుకూరికి ఆరు కిలోమీటర్ల దూరంలో పెద్దశెట్టిపల్లె గ్రామం ఉంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తట్టుకోలేక వృత్తిని వదులుకున్నారు. ప్రస్తుతం పెద్దశెట్టిపల్లెలో అధిక కుటుంబాలు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో బద్వేలు సమీపంలోని పాలెంపల్లె, ప్రొద్దుటూరు వద్ద కల్లూరు, చౌడూరు, మైదుకూరు పట్టణంలో ఒకటి రెండు కుటుంబాలు మాత్రమే ఈ వృత్తిని కొనసాగిస్తున్నారు. ప్రతిరోజూ ఇంటిల్లిపాది కష్టపడితే 15కుండల వరకు సిద్ధం చేయవచ్చునని తయారీదారులు తెలిపారు. 10రోజుల పాటు సిద్ధం చేసిన వాటిని ఓ రోజు బట్టీలో ఉంచి కాల్చి వాటిని అమ్మకానికి పెడతారు. ఒక్కొక్క దా రూ.80 వరకు ధర పలుకుతుంది. దీంతో ప్రతి రోజు రూ.500 వరకు కూలిపాటు ఉందని వారు పేర్కొంటున్నారు.

కుండల తయారీతో ఉపాధి...

ఎన్నో ఏళ్లుగా కుండల తయారీ ద్వారానే ఉపాధి పొందుతున్నాం. ఫ్రిజ్లు, వివిధ రకాల స్టీల్ పాత్రలు వచ్చిన తర్వాత మట్టి పాత్రల వాడకం తగ్గింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో చాలామంది వృత్తికి దూరమయ్యారు. తమ గ్రామంలో మాత్రం సాధారణ సమయంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ వృత్తిని కొనసాగిస్తున్నాం. వేసవిలో మట్టి కుండలకు మంచి గిరాకీ ఉంటుంది. ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు.

- శ్రీనివాసులు, కుండల తయారీ దారుడు

ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నాం..

తయారు చేసిన పాత్రలు, కుండలు గతంలో గ్రామాలకు వెళ్లి అమ్మకాలు చేపట్టేవాళ్లం. ప్రస్తుతం రాయచోటి, ప్రొద్దుటూరు, నంద్యాల తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఇక్కడికే వచ్చి కొనుగోలు చేసి తీసుకెళుతున్నారు. మార్కెటింగ్ సమస్య లేదు. ఈ వృత్తి పట్ల ఉపాధికి ఇబ్బంది లేదు. ప్రభుత్వం మట్టి సరఫరా, మార్కెటింగ్‌కు సహకారం అందిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

- జి.సుబ్బరాయుడు, పెద్దశెట్టిపల్లె

జయమ్మ కాంప్లెక్స్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పి

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఈనెల 7, 8తేదీల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన ఖరారైంది. ఈ నేపథ్యంలో 8న పులివెందులలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఆ మేరకు సోమవారం కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎస్‌పి సిద్ధార్థ కౌశిల్ ప్రారంభించబోయే ప్రాంతాల్లో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా బోలె వార్డు, మినీ సచివాలయం, జయమ్మ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. అక్కడక్కడ కొంచెం పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పలు పనులను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేశులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశా

- కొండలరావు వెల్లడి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

కౌన్సిలర్ పదవికి ఫిబ్రవరి 21నే రాజీనామా చేశానని పులివెందుల మున్సిపాలిటీలోని 23వ వార్డు కౌన్సిలర్ కొండలరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను కౌన్సిలర్ అనే విషయం డిఇఒ, ఎంఇఒకు తెలియదన్నారు. ఈ విషయంలో ఏదైనా తప్పు జరిగి ఉంటే పూర్తి బాధ్యత తనదేనని, మున్సిపల్ అధికారులకు, విద్యాశాఖ అధికారులకుకానీ ఎలాంటి సంబంధం లేదని కొండలరావు పేర్కొన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని రాంగోపాల్‌రెడ్డి మాట్లాడాలని కొండలరావు సూచించారు.

నిధుల దుర్వినియోగానికి పాల్పడిన

పంచాయతీ కార్యదర్శి బదిలీ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని అన్నవరం పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసులు గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధులు దుర్వినియోగానికి పాల్పడడంతో అధికారులు బదిలీ చేశారని గ్రామ సర్పంచ్ ఆలూరు పీరయ్య తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి, నీటి పన్ను రూ.39వేలు పంచాయతీ కార్యదర్శి సొంత అవసరాలకు వాడుకున్నారని తెలిపారు. డిపిఒకు ఫిర్యాదు చేయడంతో డిఎల్‌పిఒ, ఎంపిడిఒ గ్రామంలో విచారించారన్నారు. పంచాయతీ రికార్డులు అందుబాటులో లేవని గుర్తించి చర్యలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి దుర్వినియోగం చేసిన నిధులను వసూలు చేసి, అతన్ని కలసపాడు మండలానికి ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

సతీష్‌రెడ్డిని కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి గడపకూ వెళ్లి వైసిపి మరింత బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ నేత సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఉన్న సతీష్‌రెడ్డిని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ గొటూరు చిన్నప్ప, కౌన్సిలర్లు, వేంపల్లె, చక్రాయపేట, వేముల, సింహాద్రిపురం, పులివెందుల మండలాల్లోని ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, వైసిపి నేతలు భారీ సంఖ్యలో తరలి వచ్చి కలిశారు. తమ పార్టీలో చేరినందుకు సతీష్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. సతీష్‌రెడ్డి వైసిపిలో చేరడం సంతోషంగా ఉందని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ తెలిపారు. సిఎం జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు అందరి సహకారంతో అందరిని కలుపుకొని వెళతానని తెలిపారు. జగన్ సిఎం కావడంతో పులివెందుల నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు చెప్పారు. పులివెందుల రూపురేఖలు మార్చేందుకు కోట్లాది రూపాయలు నిధులను సిఎం ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అంకిత భావంతో పార్టీ కోసం పని చేయాలని కోరారు.

జంప్ రోప్‌లో మైదుకూరు విద్యార్థులకు పతకాలు

మైదుకూరు : బద్వేల్‌లో ఈ నెల 2,3 తేదీల్లో జరిగిన జంప్ రోప్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నాలుగవ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్-2024 పోటీల్లో మైదుకూరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పథకాలు సాధించినట్లు పాఠశాల వ్యాయామ డైరెక్టర్ వినోనియరాణి తెలిపారు. పాఠశాల నుంచి 13 మంది పాల్గొనగా హరీష్, నవీన్, అబ్దుల్ ముబారక్, అసీం, చస్మిత, మహమ్మద్ బాషా, అరిఫ్, మహబూబ్ షరీఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పథకాలు సాధించారు. అలాగే పి.నవీన్‌కుమార్, టి.హరీష్ జాతీయస్థాయికి ఎంపికయ్యారని పీడీ వినోనియరాణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు. చదువులో కూడా పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోశెట్టి రామమోహన్, లింగాల సూర్యనారాయరెడ్డి, ఆవుల శ్రీనివాసులు, మీసాల మునయ్య, రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

మైదుకూరు : ముదిరెడ్డిపల్లి తండాకు చెందిన బుక్యె సాలమ్మకు సోమవారం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సిఎం సహాయ నిధి నుంచి రూ.పది లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో ప్రస్తుతం రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు పెంచడం అద్భుతమన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు.

ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చాపాడు : గ్రామాల్లో సిబ్బంది ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ మహబూబ్ బీ, తహశీల్దార్ భూషణం సూచించారు. సోమవారం స్థానిక మండల సభా భవనంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, జిఎంఎస్‌కేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు ప్రచారానికి సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. నిత్యం పర్యవేక్షణ ఉండాలని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే తొలగించాలన్నారు. మద్యం, డబ్బు పంపిణీ చేస్తు ఓటర్లను మభ్య పెడితే వెంటనే సమాచారం అందివాలన్నారు. రాజకీయ నాయకులు ప్రచారానికి వచ్చిన సందర్భంలో చేసే ఖర్చు, వాహనాల సంఖ్య నమోదు చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా బిఎల్వోలు నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

'కౌన్సిలర్‌కు ఉద్యోగం ఎలా ఇస్తారు?'

పులివెందుల టౌన్ : కౌన్సిలర్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఎలా ఇస్తారని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపల్ కార్పొరేషన్‌లో 23వ వార్డు వైసిపి కౌన్సిలర్‌గా కొంగన పల్లి కొండలరావు గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇతను గతంలో టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి 1998లో ఉపాధ్యాయ ఉద్యోగం కోసం డియస్‌సి రాశారు. అప్పుడు అతనికి ఉద్యోగం రాలేదు. గత ఏడాది ప్రభుత్వం 1998 డియస్సి అర్హులకు ఉద్యోగాలను ఇచ్చే క్రమంలో ఇతను ఉపాధ్యాయ ఉద్యోగం పొందారు. అతను ప్రస్తుతం లింగాల మండలం లోపట్నూతల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యా యుడుగా పని చేయుచున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనం మేరకు ప్రజాప్ర తినిధి ప్రభుత్వ ఉద్యోగం చేయరాదు. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోలేదంటే రాజకీయ వత్తిళ్లు ఏ విధంగా ఉన్నాయో అర్థం అవుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అరాచకాలు అధికం

చాపాడు : మండలంలోని గుంతచియ్యపాడు గ్రామంలో సోమవారం మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అరాచకాలు ఎక్కువయ్యాయన్నారు.చాపాడు, గుంత చియ్యపాడు రైతుల కోసం ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తామన్నారు. అనంతరం పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్వోత్రా, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు అన్నవరం సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి వైవి సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్, నారపరెడ్డి, నాయబ్, రాజా, రామకృష్ణ, లక్ష్మీనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, ఇమామ్ ఖాసీం ,శివయ్య, రామిరెడ్డి, ఓబులేష్, వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పట్టణ పరిధిలోని విజయనగరం వీధిలో సోమవారం టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బాబు ష్యూరిటీ.. భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు జేబీవుల్లా, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, తాటి శ్రీని వాస్ యాదవ్, ఆవుల దస్తగిరయ్య, పాణ్యం సుబ్బరాయుడు, నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : మహిళల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని జమ్మలమడుగు ఆ పార్టీ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. సోమవారం మోరగుడిలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 10 కుటుంబాలు టిడిపిలో చేరాయి. చేరినవారిలో మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శోభన్‌బాబు, ఆంజనేయులు, శేషయ్య ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పొన్నతోట మల్లికార్జున, మోరగుడి పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి, ధనుంజయ, గురుశేఖర్, పాండురంగడు, విశ్వనాథ్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, బాలిరెడ్డి, సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరమణ, నాగదీప్ తేజ, లక్ష్మి మునిస్వామి, చెన్నయ్య, ఇమ్మానియేల్, కిషోర్, సుభాన్, శివ, బాబా మొద్దిన్, శ్రీనివాసులు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం : పిసిసి

వేంపల్లె : వైసిపి పని అయిపోందని, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కెసిఆర్‌కు పట్టిన గతే ఎపిలో కూడా సిఎం జగన్‌కు పడుతుందన్నారు. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే హోల్‌సేల్‌గా తాకట్టు పెడతారని తులసిరెడ్డి తెలిపారు. ఈనేపథ్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రమ్మని కోరుతున్నామన్నారు.

బూత్ కమిటీ సభ్యులకు అవగాహన

పులివెందుల రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మిస్సమ్మ బంగ్లా సచివాలయం పరిధిలోని 118, 119 పోలింగ్ బూత్‌లకు సంబంధించి మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ల గంగాధర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ హాజరయ్యారు. రాబోయే ఎన్నికలకు బూత్ కమిటీ ఎలా పనిచేయాలి అనేదానిపై దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఏర్వ వెంకటసుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, చాగలేటి జయ, బంగారు అంగడి నవీన్, మెకానిక్ శేఖర్ పాల్గొన్నారు.

నీటి సౌకర్యం కల్పించాలంటూ సిపిఎం ధర్నా

ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, కాలనీ వాసులు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్ఎం షరీఫ్ మాట్లాడుతూ కాలనీలో దాదాపు 150 కుటుంబాలున్నాయన్నారు. వీరికి నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్య పరిష్కరించాలని 15 రోజుల క్రితం ఆందోళన నిర్వహించిన సందర్భంలో హామీ ఇచ్చిన అధికారులు ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. ఎండాకాలం ప్రారంభం కావడంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ కమిషనర్, ఎఇ స్పందించి మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ జబర్ మియాకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గురవయ్య, లక్ష్మీదేవి, బీబీ, లక్ష్మి, పుల్లయ్య, కొండయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతులపై కలెక్టర్ చొరవ తీసుకోవాలి

ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) : అమృత్ నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు కలెక్టర్ చొరవ చూపాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యానారాయణ కోరారు. సమస్యల పరిష్కారానికి 38 రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నా స్థానిక అధికారులు కనీసం స్పందించడం లేదని తెలిపారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలైన అమృత్ నగర్ లబ్ధిదారులపై కలెక్టర్ చొరవ తీసుకొని కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆందోళనలో హరి, వెంకటేశు , నరసింహారెడ్డి, శంకర్రావు, హసీనా, నరసింహ, గోవిందమ్మ, సరస్వతి, చెన్నారెడ్డి, సుబ్బమ్మ, జయమ్మ, ప్యారి, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు : ఎసి

చాపాడు : మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని అల్లాడుపల్లెలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రమైన వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపడుతున్నామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఛైర్మన్ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసి మాట్లాడుతూ 8,9తేదీల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తహశీల్దార్ భూషణం మాట్లాడుతూ అధికారులు తమకు కేటాయించిన విధులను ఉత్సవ సందర్భంలో నిర్వర్తించాలన్నారు. ఎంపిడిఒ మహ బూబ్ బీ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణ వేణి, ఇఒ శ్రీనివాసులు, వైద్యాధికారి ఓబు లేసు, కమిటీ మెంబర్లు, పోలీస్ సిబ్బంది, విద్యుత్‌శాఖ అధికారులు, అర్చ కులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న గృహ పట్టాలు పంపిణీ

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలోని గృహాల ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ ఛైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కుమార్, ఎంపిపి రెడ్డి సావిత్రమ్మ, జగదీశ్వర్‌రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

'శ్రీవివేకానంద' విద్యార్థుల ప్రతిభ

సింహాద్రిపురం : సింహాద్రిపురంలోని శ్రీవివేకానంద పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని ఆ పాఠశాల కరెస్పాండెంట్ ఖాదర్‌వలి, డైరెక్టర్ జాఫర్‌వలి, ప్రధానోపాధ్యాయురాలు సహనాస్ బేగం తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో అబాకస్ జోనల్ లెవెల్ కాంపిటీషన్ ఈనెల 3న 2024 ఆదివారం రోజున కడపలో నిర్వహించారన్నారు. ఈ కాంపిటీషన్‌లో తమ పాఠశాల విద్యార్థులు లెవెల్-3 కేటగిరీలో జిల్లాస్థాయి మొదటి ర్యాంకును జి.దేవ దివిజ సాయి రెడ్డి, లెవెల్-1 కేటగిరీలో జిల్లాస్థాయి రెండవ ర్యాంకును జి.లక్ష్మీనరసింహ, లెవెల్-3 కేటగిరిలో కీర్తన కన్సోలేషన్ బహుమతులు, షీల్డ్ సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

మైలవరం : సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. వేపరాల గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా సిఎం జగన్మోహన్‌రెడ్డి కృషి

పంటలపై అభ్యంతరాలు తెలపాలి

లింగాల : రైతులు సాగుచేసిన పంటల వివరాలను ఆర్‌బికెలో రబీ 2023-24 ఇ క్రాప్ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించామని ఎఒ రమేష్ తెలిపారు. సోమవారం ఇప్పట్ల, కామసముద్రం గ్రామసభలను ఆయన పరిశీలించారు. ఏమైనా అభ్యంతరాలుంటే ఈనెల 7వతేదీలోగా తమ దృష్టికి తేవాలన్నారు.

రిత్విక్ సాయి (ఫైల్‌ఫొటో)

రోడ్డు ప్రమాదంలో ఐఅండ్‌పిఆర్ డిఇఇ కుమారుడు మృతి

- డిఇఇ కుటుంబానికి పలువురి ప్రగాఢ సానుభూతి

ప్రజాశక్తి - కడప

సమాచార పౌరసంబంధాల శాఖ, కడప కార్యాలయంలో సహాయ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ శ్రీనివాసులు కుమారుడు రిత్విక్ సాయి(21) ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం రాత్రి బెంగళూరుకు వెళ్లేందుకు కడప నుండి ఆర్‌టిసి బస్సులో బయలుదేరిన రిత్విక్ సాయి తను ప్రయాణిస్తున్న బస్సును గువ్వలచెరువు ఘాట్ మలుపు వద్ద లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో రిత్విక్‌సాయి మృతి చెందాడు. మృతుడు సిఎ కోర్సు పూర్తయి ఇంటర్న్ షిప్ చేస్తున్నాడు. శ్రీనివాసరావుకు ఒక కుమార్తె, ఒక కుమారుడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డిసోమవారం ఉదయం ఫోను ద్వారా శ్రీనివాసరావును పరామర్శించి, ఆయన కుటుంబానికి ఓదార్పునిచ్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాలశాఖ ఆర్జేడీ మహబూబ్ బాషా, వైఎస్ఆర్ జిల్లా డిఐపిఆర్ఒ వేణుగోపాల్ రెడ్డి, అన్నమయ్య జిల్లా డీఐపిఆర్వో భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్వో పురుషోత్తం, డివిజినల్ పీఆర్వోలు మస్తాన్ సాహెబ్, సునీల్ సాగర్, పీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు నివాసం వద్ద రిత్విక్ సాయి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE VIJAYAWADA
O.S. No. 1283 / 2023

Between:-
1. Kothamasu Bala Subramanyam
2. Kothamasu Venkata Srinivasa Rao
3. Kothamasu Syarn Prasad
.... Plaintiffs
and
Kokkiligadda Sompurnamma and others
.... Defendants

To:-
D-5:- BHATI INFRA, Hyderabad rep by YELE Narasimhulu s/o Nagamaiah, Hindu, aged about 41 years, R/o D.N0.18-161, Sheshu gari Vecdhi, Proddutur, YSR Kadapa District
D-6:- YELE Narasimhulu s/o Nagamaiah, Hindu, aged about 41 years, R/o C/o **BHATI INFRA, Hyderabad,** D.No.18-161, Sheshu gari Veedhi, Proddutur, YSR Kadapa District.

పై నెంబరులోని వాది డిక్లరేషన్ కోరుతూ పై నెంబరు దావాను దాఖలు చేసుకొనగా, 5వ మరియు 6వ ప్రతివాదులు అయిన మీకు కోర్టువారు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టువారు మీకు దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చుచూ మీ హాజరు నిమిత్తం ది. 25-3-2024కు వాయిదా వేసియున్నారు. కనుక మీరు పై తేదీన పై కోర్టులో ఉదయం 10-30 గం.లకు హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలుపవలెనని లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని 5వ మరియు 6వ ప్రతివాదులు అయిన మీకు తెలియజేయటమైనది.
వాయిదాతేది : 25-3-2024

(By order of the court)
Sri Venkat Rao. Madala
Advocate.
D.No: 26-13-35, IInd Floor
Sanyasiraju Street, Gandhi Nagar
VIJAYAWADA-S20 003.
A.P. Ph: 9 2 4 6 2 2 3 3 3 8

మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టు, కడప
O.S.No. 153/2018

జి.ఆలియాబేగం మరియు ఇతరులు.
...వాదులు
Vs
డి19. ఆరీఫాబేగం, భర్త జి.ఫైరస్ అహ్మద్, తండ్రి హాజీ ఎం.డి.రహమతుల్లా, డోర్‌నెం.1/714, 3వ ఫ్లోర్, ద్వారకా నగర్, కడప సిటి.
...ప్రతివాది నెం.19

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా మీ పైన మరియు ఇతరులపైన పైన తెలిపిన వాదులు పై కోర్టు నందు భాగపరిష్కార దావా వేసి ఉన్నారు. పై దావా 20.3.2024న వున్నది. కావున మీరు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని 20.3.2024 తేదీన ఉదయం 10.30 గం॥లకు వచ్చి మీ వాదన వినిపించవలసినది. అటుల లేని ఎడల మీ పరోక్షంలో కేసు విచారణ జరుగును.

కె.యస్.సుదర్శన్‌రెడ్డి
అడ్వకేటు, కడప.

IN THE COURT OF THE HONORABLE 1st ADDL DISTRICT JUDGE: KADAPA
I.A.No: 376/2023 in O.S.No:34/2023

2) Vallamkondu Sunil Kumar, S/o V.Nagaraju, Hin du aged a bout 53 years, Business Residing at D.No:7/604, N.G.O.Colony, Kadapa City,Kadapa City.
3) Vallamkondu Sudhir Kumar, S/o V. Naga raju, Hindu, aged about 50 years, Business Residing at D.No: 20/1030-2,Cooperative Colony, Kadapa City.
...Petitioners/Plaintiffs
Vs
Makam Anand Son of Makam Gopala Krishna, Hindu aged about 50 years Business, Resid i ng at Door No: 12/270, Bhagya Nagar Colony, Chinna chok, Presently residing at D.No: 42/528, N.G.O. Colony, Kadapa City.
...Respondent/Defendant

NOTICE TO RESPONDENT / DEFENDANT

Where as the Petitioners/ plaintiffs here in filed the suit for specific performance under agreement of sale and petition filed not to alienate the schedule mentioned property and the suit stands posted on 11-03-2024 for the due appearance of the Respondent / Defendant and therefore you being the Respondent / Defendant here by instructed to appear before the Hon'ble court On 11-03-2024 at 10:30 am Sharp personally or through an Advocate failing which the matter will be decide as ex-parte.

//By Order of the Hon'ble Court//
S.Md.KALEEL GHOUSE & P. ABBAS KHAN
Advocates for Petitioners/Plaintiff

IN THE COURT OF THE HONORABLE 1st ADDL DISTRICT JUDGE: KADAPA
O.S.No:34/2023

1) Vallamkondu Sunil Kumar, S/o V.Nagaraju, Hin du aged a bout 53 years, Business Residing at D.No:7/604, N.G.O.Colony, Kadapa City,Kadapa City.
2) Vallamkondu Sudhir Kumar, S/o V. Naga raju, Hindu, aged about 50 years, Business Residing at D.No: 20/1030-2,Cooperative Colony, Kadapa City.
...Plaintiffs
Vs
Makam Anand Son of Makam Gopala Krishna, Hindu aged about 50 years Business, Resid i ng at Door No: 12/270, Bhagya Nagar Colony, Chinna chok, Presently residing at D.No: 42/528, N.G.O. Colony, Kadapa City.
...Respondent/Defendant

SUMMONS TO DEFENDANT UNDER ORDER 5 RULE 1 AND 5 OF CPC

Where as the plaintiff here in filed the suit for speeific performance under agreement of sale and the suit stands posted on 11-03-2024 for the due appearance of the Defendant and therefore you being the Defendant here by instructed to appear before the Hon'ble court On 11-03-2024 at 10;30 Am Sharp personally or through an Advocate failing which the matter will be decide as ex-parte.

//By Order of the Hon'ble Court//
S.Md.KALEEL GHOUSE & P. ABBAS KHAN
Advocates for Plaintiffs

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA
I.A.No. 553 of 2022 in Original Suit No.5 of 2016

Between
1. Smt . V. Nagalakshmi , wife of V. Naga Prasad, aged about 50 years, Hindu , House wife, residing in D.No. 14/113 -1, Pedda Bestha Veedi , Kadapa City
2. Smt . M Usha Rani, wife of M . Suresh Babu, Hindu, House Wife, aged about 47 years, residing at D.No. B/119, Sterling Apartments, Sahukar Nagar, Banglore.
...Petitioners/ Plaintiffs
And
1.K.Venu Gopal, Son of K. Subbarayudu, Hindu, aged about 46 years , Private Employee, residing in D.No. 39/435 -9, Vivekananda Nagar , Kadapa City.
2. K.Sunil Kumar, Son of K. Subbarayudu, Hin du, aged about 43 years, Private Employee, residing at R.T.C.Colony, Kadapa City and District.
...Respondents/Defendants

ప్రతివాదులకి రెస్పాండెంట్ నెం.1 అండ్ 2 కు నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాదుల రెస్పాండెంట్స్ నెంబరు 1 అండ్ 2 హాజరు నిమిత్తము తేదీ. 28/03/2024 ఉదయం.10.30గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవల యును లేని యెడల మీ పరొక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
డి. రెడ్డెయ్య
అడ్వకేట్,
కడప, సెల్ : 9848270157.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వఅదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కడప
I.A.No. 389/2023 in O.S.No. 501/2023

1. Madam Moddu Pedda Kondaiah, S/o. Late Pala Kondaiah, aged about 84 Years, resident of Balijapalle, Mamillapalle Grampanchayat & Post, Chinthakommadinne Mandal, YSR District.
2. Madam Moddu Chinna Kondaiah, S/o. Late Pala Kondaiah, aged about 82 Years, resident of Balijapalle, Mamillapalle Grampanchayat & Post, Chinthakommadinne Mandal, YSR District.
...పిటిషనర్స్/వాదులు
Vs
1. Gangulu Rathnamma, D/o.late Gangulu Venkataiah, Hindu, aged 51years, resident of Subbannagaripalle, CKDinne Mandal, YSR Kadapa District.
2. Gangulu Munemma, D/o. late Gangulu Venkataiah, Hindu, aged 48 years, resident of Subbannagaripalle, CK Dinne Mandal, YSR Kadapa District.
...రెస్పాండెంట్స్ నెం.15&16/ప్రతివాదులు నెం.15&16

NOTICE TO RESPONDENT NOS.15 & 16/DEFENDANT NOS.15 & 16

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, తాత్కాలిక నిషేదపు ఉత్తర్వుల నిమిత్తం దాఖలు చేసిన పిటిషన్ మీ హాజరు కొరకు 19.03.2024వ తేదీన ఉదయం గం.10.30 ని.లకి పై తెలిపిన కోర్టు నందు వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//
కె.విజయక్రిష్ణ., B.A., L.L.B.,
పిటిషనర్స్ తరపున న్యాయవాది,
సెల్: 9959887870.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వఅదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కడప
O.S.No. 501/2023

1. Madam Moddu Pedda Kondaiah, S/o. Late Pala Kondaiah, aged about 84 Years, resident of Balijapalle, Mamillapalle Grampanchayat & Post, Chinthakommadinne Mandal, YSR District.
2. Madam Moddu Chinna Kondaiah, S/o. Late Pala Kondaiah, aged about 82 Years, resident of Balijapalle, Mamillapalle Grampanchayat & Post, Chinthakommadinne Mandal, YSR District.
...వాదులు
Vs
1. Gangulu Rathnamma, D/o.late Gangulu Venkataiah, Hindu, aged 51years, resident of Subbannagaripalle, CKDinne Mandal, YSR Kadapa District.
2. Gangulu Munemma, D/o. late Gangulu Venkataiah, Hindu, aged 48 years, resident of Subbannagaripalle, CK Dinne Mandal, YSR Kadapa District.
...ప్రతివాదులు నెం.15&16

15వ మరియు 16వ ప్రతివాదులకు దావా సమన్లు

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పై కేసులో కనపరచిన ఆస్తికి ఈ కేసులోని వాదులు అసలైన హక్కుదారులు అని సదరు ఆస్తిపై వారికి ఉన్న అనుభవ హక్కులను కాపాడుకొనుటకు కోర్ట్ నందు దాఖలు చేసిన దావా, మీ యొక్క హాజరు కొరకు 19.03.2024వ తేదీన ఉదయం గం.10.30 ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//
కె.విజయక్రిష్ణ., B.A., L.L.B.,
వాదుల తరపున న్యాయవాది,
సెల్: 9959887870.